# కాంగ్రెస్ హయాంలో ప్రగతి శూన్యం



మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

- 11 ఏండ్లల్లో చేసిందేమీ లేదు
- రైతుబంధు నిలిపివేయాలని ఈసీకి ఫిర్యాదుచేశారు
- ఎక్సైజ్, క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

పాలమూరు, నవంబర్ 2 : కాంగ్రెస్ పార్టీ 55ఏండ్ల పాలనలో రైతులకు చేసిన మేలు ఏమీలేదని, కరువుకాటకాలతో ఆత్మహత్యలకు నిలయంగా మార్చిందని ఎక్సైజ్, క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ మండలం ఓబులాయపల్లితండా, ఓబులాయపల్లి, కోటకదిర గ్రామాల్లో మంత్రి ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో కరువు కాటకాలతో ప్రజలు అల్లాడారని, సీఎం కేసీఆర్ హయాంలో పండుగలా సాగు చేసుకుంటున్నారన్నారు. 60ఏండ్లలో కనీసం తాగేందుకు కూడా నీళ్లు లేవని, నేడు తాగు, సాగునీటితో పల్లెలు, పట్టణాలు పచ్చబడ్డాయన్నారు. రైతుబంధు ద్వారా రైతులు సాయం చేస్తున్న పథకాన్ని కూడా కాంగ్రెస్ పార్టీ ఓర్వలేక ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి ఆపించారని విమర్శించారు. రైతుబంధును కేవలం నెల రోజులు మాత్రమే ఆపగలరని, మా ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందని, మా రైతన్నకు అందిస్తామన్నారు. ఏడాదికి ఎకరానికి రూ.16వేలు రైతుబంధు సాయం అందించనున్నట్లు వెల్లడించారు. పాలమూరు-రంగారెడ్డి ద్వారా ఉమ్మడి జిల్లాలోని ప్రతి ఎకరానికి సాగునీరు అందించి కరువును శాశ్వతంగా పారదోలుతామన్నారు. మన్యంకొండ వద్ద రోప్‌వే, టూరిజం హోటల్, ఏసీ కల్యాణ మండపం నిర్మిస్తున్నామని తెలిపారు. శాంతా నారాయణగౌడ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదల కుటుంబాలకు పుస్తె, మెట్టెలు అందించి సామూహిక వివాహాలు జరిపిస్తున్నామన్నారు. తన జీవితం ప్రజా సేవకే అంకితమన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ నర్సింహారెడ్డి, ఎంపీపీ సుధాశ్రీ, జెడ్పీటీసీ వెంకటేశ్వరమ్మ, వైస్ ఎంపీపీ అనిత, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, పీఏసీసీఎస్ చైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి, సర్పంచులు రమ్య, చంద్రకళ, అంజమ్మ, శ్రీకాంత్‌గౌడ్, రాంచంద్రయ్య పాల్గొన్నారు.



పిల్లి సురేశ్ అంతిమ యాత్రలో పాడె మోస్తున్న మంత్రి

**కాంగ్రెస్, బీజేపీతోనే దేశానికి నష్టం..**

మహబూబ్‌నగర్ అర్బన్, నవంబర్ 2 : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ప్రతిపక్షాలు ఖాళీ అవుతున్నాయని, కాంగ్రెస్, బీజేపీ వల్ల దేశానికి నష్టం జరుగుతున్నదని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో విజయ్‌ప్రసాద్‌తోపాటు 50మంది, కొత్తగంజ్, మోతినగర్, బీకేరెడ్డి కాలనీ, రాజేంద్రనగర్, వేపూర్‌గేరికి చెందిన సుమారు 200 మంది మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. 70ఏండ్లుగా దేశాన్ని పాలిస్తున్న కాంగ్రెస్, బీజేపీ వల్ల ప్రజలకు కనీస వసతులు లేవన్నారు. రెండు ప్రధాన పార్టీలు కలిసి ప్రాతీయ పార్టీలు ఎదగకుండా చేస్తున్నట్లు విమర్శించారు.

**పాడె మోసిన మంత్రి..**

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, నవంబర్ 2 : జిల్లా కేంద్రంలోని మర్లుకు చెందిన మాజీ కౌన్సిలర్ పిల్లి సురేశ్ కొన్ని రోజులుగా అనారోగ్యంతో గురువారం హైదరాబాద్‌లోని కిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. గురువారం సాయంత్రం మంత్రి శ్రీనివాస్‌గౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొని పాడె మోశారు.

## ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

- బీఆర్‌ఎస్ హయాంలోనే అభివృద్ధి
- జడ్చర్లలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఇంటింటి ప్రచారం



మహిళలతో కలసి బొడ్డెమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్ల టౌన్, నవంబర్ 2 : ప్రతి ఇంటికీ సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు అందించి అండగా నిలిచారని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 5, 19వ వార్డుల్లో గురువారం జడ్చర్ల బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు తిలకం పెట్టి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి హారతులు పట్టారు. ఇంటింటికీ తిరుగుతూ ఎమ్మెల్యే ప్రజలతో మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, తాగునీరు, కరెంటు సక్రమంగా అందుతుందా.. రోడ్లు, డ్రైనేజీ సదుపాయాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు, ఆడబిడ్డలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రచారం కొనసాగించారు. వచ్చే ఐదేండ్లలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేయనున్న పథకాలను గురించి వివరిస్తూ బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలో పొందుపర్చిన సంక్షేమ పథకాలన్నీ ప్రతి కుటుంబానికి అందిస్తామన్నారు. నవంబర్30వ తేదీన జరుగనున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బీఆర్‌ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. పలుచోట్ల మహిళలు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో కలిసి బొడ్డెమ్మ ఆడారు. కారు గుర్తుకు మా ఓటు అంటూ ప్రజలు నినాదాలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి, కౌన్సిలర్లు నవనీతకొండల్, సాజిదా ఇఫ్తెకారొద్దీన్, తెలంగాణ సంగీత, నాటక అకాడమీ మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, వైస్ చైర్మన్ దానిష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మురళి, మాజీ సర్పంచ్ రేణుక, ముడా డైరక్టర్ రవిశంకర్, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆరు గ్యారెంటీలు ఉత్తమాటే..

- మోసం చేసేందుకు ప్రజాక్షేత్రంలోకి వస్తున్న కాంగ్రెస్ నేతలు
- ఇప్పటివరకు జరిగిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలి
- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర, నవంబర్ 2 : కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ఉత్తమాటే అని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని వెంకటాయపల్లి గ్రామంలో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ మోసం చేసేందుకు కాంగ్రెస్ నేతలు ప్రజాక్షేత్రంలోకి వస్తున్నారని, వారితో జాగ్రత్తగా ఉండాలన్నారు. కర్ణాకట ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. హామీలను విస్మరించిందన్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. మండలంలోని జీనుగరాల గ్రామంలో వేసవి వచ్చిందంటే ప్రజలు తాగునీటి కోసం చాలా ఇబ్బందులు పడేవారని, నేడు మిషన్‌భగీరథ ద్వారా ఇంటింటికి నల్లాల ద్వారా తాగునీరందిస్తుండడంతో మహిళలకు కష్టాలు తొలిగాయన్నారు. వెంకటాయపల్లి గ్రామంలో 65 మంది పేదలకు ఇండ్లు మంజూరు చేశామని, ఇంకా మిగిలిన 20 మందికి గృహలక్ష్మి కింద ఆర్థిక సాయం అందిస్తామన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటేసి మరింత అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఓట్ల రాజకీయాలు చేయడంతో కొత్త బిచ్చగాళ్లు గ్రామాల్లోకి వస్తుంటారని, వారికి కారు గుర్తుకే ఓటేస్తామన్న విషయాన్ని తెగేసి చెప్పాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటున్నాయన్నారు. వాగులపై చెక్‌డ్యాంలు నిర్మించడంతో గ్రామంలో ఎక్కడ చూసినా పచ్చని పంటపొలాలు దర్శనమిస్తున్నాయన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని ఆరోపణలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రమాదేవి, జెడ్పీటీసీ అన్నపూర్ణ, వైస్ ఎంపీపీ సుజాత, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ విజయ, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు నరసింహారెడ్డి, సర్పంచులు ఆంజనేయులు, శ్యాంసుందర్‌రెడ్డి, ముడా డైరెక్టర్ రాజు పాల్గొన్నారు.

## గ్రామాల రూపురేఖలు మార్చాం

- వీరన్నగుట్టపైకి రోడ్డు ఏర్పాటు చేస్తా..
- నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

కోయిలకొండ, నవంబర్ 2 : గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రూపురేఖలు మార్చామని నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పారుపల్లి, వీరంపల్లి, మోదీపూర్, ఇబ్రహీంనగర్, ఖాజీపూర్, నల్లవెల్లి గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వంలో తండాలను, మారుమూల గ్రామాలను పంచాయతీలుగా చేసి అన్నివిధాలా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ తాగునీరు అందించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదన్నారు. కోయిలకొండ అభివృద్ధే లక్ష్యం గా రూ.498కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే 3గంటల కరెంట్ ఇచ్చి అన్ని పథకాలను బంద్ చేస్తారన్నారు. మండలంలోని ప్రసిద్ధ వీరభద్రస్వామి గుట్టపైకి రోడ్డు కల సాకారం చేస్తానని ఆచార్యపూర్‌లో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి తెలిపారు. శ్రీరామకొండ మాదిరిగా వీరన్నగుట్ట పైకి రోడ్డు వేసేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. వీరభద్రస్వామి ఆలయం వరకు మిషన్ భగీరథ పైపులైన్ వేయడం జరిగిందన్నారు. రాబోయే కాలంలో శ్రీరామకొండ, వీరభద్రస్వామి ఆలయాలను అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సమన్వయకర్త రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ విజయభాస్కర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణయ్య, సింగిల్‌విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కృష్ణయ్యయాదవ్, సర్పంచులు ఆంజనేయులు, రాము, కల్పన, రాములు, నాయకులు రవి, బుచ్చిరెడ్డి, మైబన్న, రాములు, సత్యయ్య, ఆశన్నగౌడ్, శివగౌడ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**బీసీలకు ద్రోహం చేసిన కాంగ్రెస్ : మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్**

కాంగ్రెస్ పార్టీ బీసీ ద్రోహి అని మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ మండిపడ్డారు. గురువారం శేరివెంకటాపూర్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీసీలను రాజకీయంగా ఎదగకుండా రూ.కోట్లకు టికెట్లు అమ్ముకుంటున్నారని విమర్శించారు. సీఎం కేసీఆర్ హయాంలో అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని, కాంగ్రెస్‌ను నమ్మితే అభివృద్ధి మళ్లీ వెనక్కి వెళ్లిపోతుందన్నారు. బీఆర్‌ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం కోయిలకొండ మాజీ జెడ్పీటీసీ, కాంగ్రెస్ నాయకులు విద్యాసాగర్ గురువారం ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి, ఎర్రశేఖర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.



బీఆర్‌ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

## కాంగ్రెస్, బీజేపీలను తరిమికొట్టాలి

- సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌కు శ్రీరామరక్ష
- 6న సీఎం సభను జయప్రదం చేయాలి
- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



పాండురంగ స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

ఆత్మకూరు, నవంబర్ 2 : దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి పరిపాలించిన కాంగ్రెస్, బీజేపీలు ప్రజలకు చేసిందేమీ లేదని బీఆర్‌ఎస్ మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఆత్మకూరు పట్టణంలో ఆపార్టీ మండల ముఖ్యనాయకులు, బూత్ కమిటీల ప్రతినిధులతో గురువారం ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. తెల్లరేషన్‌కార్డు కలిగిన పేద కుటుంబాలకు రూ. 5లక్షల బీమా పథకాన్ని బీఆర్‌ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిందన్నారు. సౌభాగ్యలక్ష్మి ద్వారా మహిళలు ప్రతినెలా రూ. 3వేలు, అన్నపూర్ణ ద్వారా సన్నబియ్యం, రూ.400లకే గ్యాస్ సిలిండర్‌తో పాటు రైతుబంధును ఐదేండ్లలో రూ. 16వేలు పెంచడం ఇలా కులమతాలకు అతీతంగా అభివృద్ధి ధ్యేయంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు గ్రామాల్లోకి వస్తారని, ఇన్నాళ్లు వారు ఏం చేశారని నిలదీయాలన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్షని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఏనాడూ ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోలేదని విమర్శించారు. ఓట్ల కోసమే ఆ పార్టీలు ప్రజల్లోకి వస్తున్నాయన్నారు. రానున్న రోజుల్లో ఆత్మకూరుకు తప్పక పూర్వవైభవం వస్తుందన్నారు. రెవెన్యూ డివిజన్ ఆకాంక్షను తప్పక నెరవేరుస్తానని హామీనిచ్చారు. ఈనెల 6న మక్తల్ నియోజకవర్గ కేంద్రానికి సీఎం కేసీఆర్ రానున్నారని, ఆ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి ఆంజనేయగౌడ్ మాట్లాడుతూ కార్యకర్తలు ఎన్నికలు పూర్తయ్యేవరకు సైనికుడిలా పనిచేయాలన్నారు. అనంతరం మూలమల్లలో నిర్వహిస్తున్న పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్, ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, జెడ్పీటీసీ శివరంజని, పీఏసీసీఎస్ అధ్యక్షులు గాడి కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీ యాదవ్, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మొగిళి శ్రీధర్‌గౌడ్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.